క్లుప్తంగా

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



సిరికొండ: మండలంలోని తూంపల్లి మాజీ సర్పంచ్ శివతో పాటు పలువురు బీఆర్‌ఎస్ నాయకులు తిరుపతి, ప్రకాష్‌లు మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే భూపతిరెడ్డి వారికి కాంగ్రెస్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. డీసీసీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్‌రెడ్డి, జెడ్పీటీసీ మాన్‌సింగ్, బాల్‌రాజ్, మైనార్టీ సెల్ మండలాధ్యక్షుడు ఆసిఫ్, భూపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన



జక్రాన్‌పల్లి: మండలంలోని తొర్లికొండ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కింద మంజూరైన అభివృద్ధి పనులను ఎంపీడీవో కిరణ్ మంగళవారం పరిశీలించారు. పనులు నాణ్యతగా ఉండేలా చూసుకోవాలని కమిటీ సభ్యులకు సూచించారు. పీఆర్ ఏఈ సురేంద్రవర్మ, హెచ్‌ఎం జంగం అశోక్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బైండ్ల రాధ, సీఆర్పీ నరేష్, ఐకేపీ నాగమణి పాల్గొన్నారు.

నగరంలో క్రీడా శిక్షణ శిబిరం ఏర్పాటు చేయాలి



నిజామాబాద్‌నాగారం: నగరంలో క్రీడాకారులు ఎక్కువగా ఉన్నారని, శిక్షణ శిబిరం అత్యవసరమని సీనియర్ క్రీడాకారుడు నేషనల్ అథ్లెటిక్స్ గోల్డ్‌మెడలిస్టు సయ్యద్ ఖైసర్ పేర్కొన్నారు. ఈమేరకు జిల్లా క్రీడల అధికారి ముత్తెన్నకు మంగళవారం ఆయన వినతిపత్రం అందజేశారు. నగరంలోని పలువురు క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయస్థాయిలో రాణిస్తున్నారన్నారు. అలాంటప్పుడు క్రీడాకారులకు నగరంలో కూడా శిక్షణ శిబిరం ఉండాలన్నారు. క్రీడలకు సంబంధించి అసోసియేషన్‌లలో రాజకీయ నాయకులు కొనసాగడం సరికాదన్నారు.

డిప్యుటేషన్ ఉపాధ్యాయులను కొనసాగించండి



నిజామాబాద్‌అర్బన్: డైట్ కళాశాలలో ఉర్దూ మీడియంలో డిప్యుటేషన్‌పై కొనసాగుతున్న ఉపాధ్యాయులను యథావిధంగా కొనసాగించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం డైట్ కళాశాలలో వారు ధర్నా చేశారు. ఈసందర్భంగా ఛాత్రోపాధ్యాయ విద్యార్థులు మాట్లాడుతూ.. డిప్యుటేషన్‌లో ఉన్న ఉపాధ్యాయులను కొనసాగిస్తూ, రెగ్యులర్ ఫ్యాకల్టీని నియమించే విధంగా చర్యలు తీసుకోవాలని గతంలో కలెక్టర్‌ను కోరామన్నారు. కానీ డిప్యుటేషన్‌లో ఉన్న ఇద్దరు ఫ్యాకల్టీలను కూడా ఇప్పుడు తీసివేయడం సరికాదన్నారు. వెంటనే అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు.

పుస్తక పఠనంతో జ్ఞానం



సుభాష్‌నగర్: చిన్ననాటి నుంచే పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలని, నిజ జీవితంలో పుస్తక పఠనంతో అపారమైన జ్ఞానాన్ని సంపాదించుకోవచ్చని నిజామాబాద్ ఉమ్మడి జిల్లా సహకార కేంద్ర బ్యాంకు సీఈవో నాగభూషణం వందే పేర్కొన్నారు. నగరంలోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్‌స్ట్రక్షన్‌లో మంగళవారం ప్రపంచ పుస్తక దినోత్సవాన్ని పురస్కరించుకుని అనాథ పిల్లలు, విశేషాంగులు, విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్ బాక్సులు, డ్రాయింగ్‌బుక్స్ పంపిణీ చేశారు. అనంతరం నాగభూషణం వందే మాట్లాడుతూ.. పుస్తకాలను నిత్యం చదవడం వల్ల అనేక విషయాలు తెలుసుకోవచ్చన్నారు. బ్యాంకు జనరల్ మేనేజర్లు సూర్య ప్రకాశ్, ఫణి శ్రీరామ్, కంఠేశ్వర్ బ్రాంచ్ మేనేజర్ శ్వేత చంద్రిక, బ్యాంకు సిబ్బంది, స్నేహ సొసైటీ సెక్రటరీ సిద్ధయ్య, ప్రిన్సిపాల్ జ్యోతి, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.





సారంగాపూర్ హనుమాన్ ఆలయంలో క్యూ కట్టిన భక్తులు

ఘనంగా హనుమాన్ జయంతి



కాషాయ జెండాలతో అశోక టవర్స్ చిన్నారులు

సాక్షి నెట్‌వర్క్: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో మంగళవారం హనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అన్ని మండలాలు, గ్రామాల్లో గల అంజన్న ఆలయాల్లో స్వామివారిని ప్రత్యేకంగా పూలు, పండ్లతో అందంగా అలంకరించారు. పలు రకాల వంటకాలతో నైవేధ్యాలను సమర్పించారు. భక్తులు ఆలయాలకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ చాలీసా పారాయణం, భజనలు నిర్వహించారు. అనంతరం ఆలయాల కమిటీల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. పలు గ్రామాల్లో హనుమాన్ చిత్రపటం, విగ్రహాలతో శోభాయాత్ర నిర్వహించారు. ఆంజనేయ మాలధారులు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. డిచ్‌పల్లి మండలంలోని రాంపూర్ గ్రామంలో నిర్వహించిన హనుమాన్ జయంతి వేడుకల్లో రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్ హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఆర్యనగర్‌లో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి హాజరై ప్రారంభించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. నగరంలో హనుమాన్ జయంతి సందర్భంగా శోభాయాత్ర నిర్వహించారు.



సారంగపూర్ ఆలయంలోని హనుమాన్ విగ్రహం



బెటాలియన్‌లోని హనుమాన్ ఆలయంలో హోమం



గోల్‌హనుమాన్ ఆలయంలో భక్తుల సందడి



తెయూ హనుమాన్ ఆలయంలో..



నల్లవెల్లిలో..







రాంపూర్ హనుమాన్ ఆలయంలో రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి.. అన్నదానం నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్.. జెడ్పీ ఆవరణలోని అంజన్న ఆలయంలో చైర్మన్ విఠల్‌రావు పూజలు.. ఆర్యనగర్‌లో అన్నదానం నిర్వహిస్తున్న దినేష్ కులాచారి.. సిరికొండలో..



సిరికొండలో అన్నదానంలో పాల్గొన్న భక్తులు



ధర్పల్లి మండల కేంద్రంలో.



పడకల్‌లో..



తిర్మన్‌పల్లిలో..



డిచ్‌పల్లిలో హనుమాన్ శోభాయాత్ర



శోభాయాత్రలో శివుడు నందిల ప్రతిమ



నగరంలోని శోభాయాత్రలో విల్లు ఎక్కు పెడుతున్న యువకుడు



నగరంలో నిర్వహించిన శోభాయాత్రలో ఆకట్టుకున్న రాముడు, శివాజీ, దత్తాత్రేయ, భారతమాత ప్రతిమలు

హిందూ ధర్మాన్ని రక్షించుకోవాలి




నగరంలో శోభాయాత్ర ముగింపు సభలో మాట్లాడుతున్న నర్రా వెంకట శివకుమార్.. పాల్గొన్న ప్రజలు

నిజామాబాద్‌అర్బన్: హిందు ధర్మంను సంరక్షించుకునే బాధ్యత మనపై ఉందని ఆర్‌ఎస్‌ఎస్ ఇందూరు విభాగ్ ప్రచారక్, తెలంగాణ ప్రాంత సహ బౌద్ధిక్ ప్రముఖ్ నర్రా వెంకటశివకుమార్ అన్నారు. నగరంలో హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించిన విజయయాత్ర ఘనంగా కొనసాగింది. రాజరాజేంద్ర చౌరస్తాలో ఏర్పాటు చేసిన యాత్ర ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మతం మారిన వాడు పిరికివాడని, ధైర్యవంతుడే హిందువు అని అన్నారు. హిందూవులు సంఘటితంగా నిలబడితే ప్రపంచం కూడా ఏమి చేయలేదన్నారు. హిందు ధర్మం కోసం హిందువులందరూ వంద శాతం ఓటు హక్కును వినియోగించుకొని తమ సత్తా చటాలన్నారు. ఓటు వేయకుంటే హిందు ధర్మం నాశనమయ్యే అవకాశం ఉందన్నారు. అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ.. మన పండుగలను ప్రతి ఏటా అంగరంగవైభవంగా నిర్వహించుకోవాలన్నారు. ఎంపీ అర్వింద్ మాట్లాడుతూ.. కామన్ సివిల్‌కోడ్ అమలు చేసేందుకు బీజేపీ గట్టి నిర్ణయం తీసుకుందన్నారు. పిట్ల కృష్ణ మహారాజ్, భజరంగ్‌దళ్, వీహెచ్‌పీ, ఏబీవీపీ నేతలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పిట్లకృష్ణ మహారాజ్

ఆధ్యాత్మికం

కొనసాగుతున్న విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు



నిజామాబాద్‌రూరల్: రూరల్ మండల పరిధిలోని దుబ్బ ప్రాంతంలో పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. అలాగే ఆలయానికి మంగళవారం బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి వచ్చి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుబ్బ మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు శరత్‌కుమార్, పంచరెడ్డిచరణ్, బట్టు అంజయ్య, శ్యామ్, రాజేందర్ పాల్గొన్నారు.

వైభవంగా రథోత్సవం



ఇందల్వాయి: మండలకేంద్రంలోని రామాలయ ఉత్సవాలు మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా స్వామి వారికి రథోత్సవం నిర్వహించారు. నూతనంగా ఏర్పాటు చేసిన రథం భక్తులను ఆకట్టుకుంది. ఆలయ కమిటీ సభ్యులు, వీడీసి సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

రసవత్తరంగా కుస్తీపోటీలు

మోపాల్: బోర్గాం (పి)లో మంగళవారం హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించిన కుస్తీ పోటీలు రసవత్తరంగా కొనసాగాయి. కొబ్బరికాయ కుస్తీతో మొదలుకొని రూ.వెయ్యి వరకు పోటీలు జరిగాయి. ఫైనల్ పోటీల్లో గెలుపొందిన మహారాష్ట్రకు చెందిన మల్లయోధుడికి ఐదు తులాల వెండి కడియం బహూకరించారు. నిర్వాహకులు శ్రీను, రాము, గుత్ప రఘు, రచ్చ ఆనంద్, బంటు రవి, చిట్టి పండరి, కామర్స్ శేఖర్ పాల్గొన్నారు.



రుద్రూర్: మండలంలోని అంబం(ఆర్) గ్రామంలో మంగళవారం నిర్వహించిన కుస్తీ పోటీలు రసవత్తరంగా కొనసాగాయి. గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది హన్మాన్ జయంతి సందర్భంగా కుస్తీ పోటీలు నిర్వహిస్తారు. కుస్తీ పోటీలో వివిధ ప్రాంతాల నుంచి కుస్తీ వీరులు తరలివచ్చారు. విజేతలకు నగదు బహుమతి అందజేశారు. వీడీసీ ప్రతినిధులు శానం పోశెట్టి, కమ్మరి రవి, పట్టెపు రాములు, ఎంజీఆర్, ఆత్కూరి మహేష్, తాహెర్, హన్మాండ్లు, నర్సయ్య పాల్గొన్నారు.

'మంచాల' దంపతులకు సన్మానం



సుభాష్ నగర్: ఆర్యనగర్‌లోని అభయ వీరాంజనేయ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మంచాల శంకరయ్య గుప్తా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మంచాల జ్ఞానేందర్ దంపతులను ఘనంగా సన్మానించారు. ట్రస్ట్ ద్వారా చేస్తున్న అనేక సేవా కార్యక్రమాలను గుర్తించి వారిని సన్మానించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అంతకుముందు వారు ఆలయంలో పూజలు చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు రాజమౌళి గుప్త పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	75,000	వెండి (కిలో)	87,000
22 క్యారెట్స్	69,199		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	20	40	గాజరుగడ్డ	40	60
బెండకాయ	35	60	పచ్చిమిర్చి	70	100
జీరకాయ	45	70	దోసకాయ	20	40
దొండకాయ	20	40	ఆలుగడ్డ	30	50
బీర్నిసుకాయ	30	60	గోబిగడ్డ	40	60
కాకరకాయ	50	70	గోబిపువ్వు	35	60
వంకాయ	25	50	బీట్‌రూట్	20	40
పాలకూర	35	60	కరివేపాకు	40	60
మెంతికూర	20	40	చామగడ్డ	50	70
కొత్తిమీర	25	50	గోరుచిక్కుడు	45	60
పుదీనా	35	50	చిక్కుడుకాయ	60	80
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

- స్క్రీన్-1: మార్కెట్ మహాలక్ష్మీ(తెలుగు)-10.50; టిల్లు స్క్వేర్(తెలుగు)-1.45, 7.30; మంజుమ్మల్ బాయ్స్(తెలుగు)-4.35,10.30
- స్క్రీన్-2: పారిజాత పర్వం(తెలుగు)-1.30; ది ఫ్యామిలీ స్టార్(తెలుగు)-4.30,10.30; లవ్ యు శంకర్(హిందీ)-7.40
- స్క్రీన్-3: హ్యాపీడేస్(తెలుగు)-10.30 ,4.30, 10.30- టెనెంట్(తెలుగు) -1.40; మంజుమ్మల్ బాయ్స్(తెలుగు)-7.35

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

- స్క్రీన్-1: ది ఫ్యామిలీ స్టార్(తెలుగు)-1.10,7.25; టిల్లు స్క్వేర్(తెలుగు)-4.30 ,10.25
- స్క్రీన్-2: గాడ్జిల్లా ఎక్స్ కాంగ్(3డీ-తెలుగు)-1.40; (మంజుమ్మల్ బాయ్స్ (తెలుగు)-4.20, 10.35; బడే మియా చోటే మియా(3డీహిందీ)-7.15
- స్క్రీన్-3: తెప్ప సముద్రం(తెలుగు)-1.40; పారిజాత పర్వం(తెలుగు)-4.35; గీతాంజలి మళ్ళీ వచ్చింది(తెలుగు)-7.30; మార్కెట్ మహాలక్ష్మీ(తెలుగు)-10.35
- స్క్రీన్-4: హ్యాపీడేస్(తెలుగు)-1.30; లవ్ యు శంకర్(హిందీ)-4.50; టెనెంట్(తెలుగు)-7.30; మైదాన్(హిందీ)- 9.50

- దేవి: టిల్లు స్క్వేర్ (తెలుగు)
- నటరాజ్: హ్యాపీడేస్(తెలుగు)
- లలితామహల్: ది ఫ్యామిలీ స్టార్ (తెలుగు)
- విజయ్: గీతాంజలి మళ్ళీ వచ్చింది(తెలుగు)